క్లుప్తంగా

విద్యా కానుకల పంపిణీకి చర్యలు



భవనాన్ని పరిశీలిస్తున్న అధికారులు

జి.సిగడాం: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు జగనన్న విద్యాకానుకలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని జేవీకే రాష్ట్ర పరిశీలికులు విజయభాస్కర్ చెప్పారు. కానుకలను సక్రమంగా భద్రపరచాలని సిబ్బందికి సూచించారు. స్థానిక ఎంఆర్‌సీ కార్యాలయంలో ఉన్న భవనాలను సోమవారం పరిశీలించారు. జగనన్న విద్యా కానుకల పంపిణీపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. డీఈవో గార పగడాలమ్మ, ఎంఈవో అరసాడ రవి, ప్రధానోపాధ్యాయులు సీర రాము, ఏపీఎం రెడ్డి రామకృష్ణంనాయుడు, సీఆర్పీలు ఉన్నారు.

ఉపాధి పనులు ప్రారంభం



ఫరీదుపేటలో పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ చిరంజీవి

ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేట, ముద్దాడ గ్రామాల్లో ఉపాధి హామీ పనులు సోమవారం ప్రారంభమయ్యాయి. ఫరీదుపేటలో ఎంపీపీ మొదలవలస చిరంజీవి, ముద్దాడలో సర్పంచ్ ముద్దాడ శంకరరావు ప్రారంభించారు. జాబ్ కార్డు ఉన్నవారు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గరిష్ఠ వేతనం వచ్చేలా క్షేత్రస్థాయి సిబ్బంది వేతనదార్లలో అవగాహన కల్పించాలన్నారు. ఫరీదుపేట సర్పంచ్ కొత్తకోట పూర్ణచంద్రరావు, నాయకులు సత్తారు గోపీ, మొదలవలస కృష్ణ పాల్గొన్నారు.

పేదలకు దుస్తులు పంపిణీ

లావేరు: గురుగుబిల్లి గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఇజ్జాడ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సామాజిక న్యాయ వారోత్సవాల కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలోని దళితులతో ముఖాముఖీ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా పేదలకు దుస్తులను బీజేపీ ఎచ్చెర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి నడుకుదిటి ఈశ్వరరావు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఇజ్జాడ శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పీవీ రత్నం, విజయనగరం పార్లమెంటు ఎస్సీ మోర్చా అధ్యక్షుడు టొంపల అప్పలరాజు, బంటుపల్లి ఎంపీటీసీ మాజీ సభ్యుడు గురాల రఘునాథ్ పాల్గొన్నారు.

విపత్తులపై అవగాహన



క్షతగాత్రులను తరలించడంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం రూరల్: సాధుపేట, జాలారిపేట గ్రామాల్లో 10వ బెటాలియన్ ఎన్‌డీఆర్‌ఎఫ్ దళం జాతీయ విపత్తులపై సోమవారం అవగాహన కల్పించారు. వరదలు, భూకంపాలు, అగ్నిప్రమాదాలు సంభవించినపుడు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఎవరికైనా గుండెపోటు వస్తే సీపీఆర్ ఎలా చేయాలి, ప్రమాదాల్లో గాయపడిన వారికి ప్రథమ చికిత్స చేయడంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, ఎంపీడీవో రఘు, స్థానిక సర్పంచ్ గంగు నరేంద్రకుమార్, ఎన్‌డీఆర్‌ఎఫ్ కమాండర్ ఎస్‌కే బెహరా పాల్గొన్నారు.

మజ్జిగ వితరణ

శ్రీకాకుళం అర్బన్: జిల్ ఫౌండేషన్, న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో నగరంలోని చైతన్య స్కూల్ వద్ద విద్యార్థులకు సోమవారం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు మజ్జిగ పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్ ఫౌండేషన్ ప్రతినిధి జాడ సాయి, జేసీఐ గ్రీన్ సిటీ ప్రతినిధి మణిశర్మ, న్యూ బ్లడ్ బ్యాంక్‌కు చెందిన డాక్టర్ టి.మణికంఠ, మేనేజర్ సత్యసాయి పాల్గొన్నారు.

జేసీఐ కార్యవర్గం ప్రమాణ స్వీకారం

శ్రీకాకుళం అర్బన్: జేసీఐ శ్రీకాకుళం సన్‌రైజర్స్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం సోమవారం శ్రీకాకుళంలో ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథులుగా జేసీఐ ఇండియా జోన్-4 అధ్యక్షుడు వర్మ, రజిత, సురేష్ గొంప, జామి భీమశంకరరావు, గీతా శ్రీకాంత్ పాల్గొన్నారు.

రుణాల మంజూరుకు కృషి

జి.సిగడాం: మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలను తిరిగి సకాలంలో చెల్లిస్తే కొత్తగా రుణాల మంజూరుకు కృషి చేస్తానని మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వాన ప్రమీలరాణి అన్నారు. స్థానిక ఐకేపీ కార్యాలయంలో గ్రామాఖ్య సంఘాల సభ్యులతో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మహిళల సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు.



లావేరు: అప్పాపురంలో సంక్షేమాన్ని వివరిస్తున్న నాయకులు



ఎచ్చెర్ల క్యాంపస్: ఇబ్రహీంబాద్‌లో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం



లావేరు: అప్పాపురంలో ఇంటిగోడకు స్టిక్కర్లు అంటిస్తున్న దృశ్యం



జి.సిగడాం: సంతవురిటిలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నాయకులు

ఊరూరా 'మా నమ్మకం నువ్వే జగన్'



శ్రీకాకుళం రూరల్: అవ్వకు కరపత్రం అందజేస్తున్న నాయకులు



జి.సిగడాం: దవళపేటలో వృద్ధురాలు అమ్మయ్యమ్మకు కరపత్రాలను అందజేస్తున్న శ్రీరామమూర్తి



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): కార్యక్రమంలో ఊడి సంజన తదితరులు

లావేరు: ఊరూరా 'జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం ఉత్సాహంగా జరుగుతోంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించి లబ్ధిదారుల అభిప్రాయాన్ని అడిగి తెలుసుకుంటున్నారు. లావేరు మండలంలోని అప్పాపురం, వేణుగోపాలపురం తదితర గ్రామాల్లో సోమవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటి యజమాని అనుమతితో గోడపై, సెల్‌ఫోన్లపై స్టిక్కర్లను అతికించారు. పార్టీ బూత్ కమిటీ మండల మాజీ కన్వీనర్ లుకలాపు అప్పలనాయుడు, సర్పంచ్ జగ్గరోతు నాగరత్నం, ఉప సర్పంచ్ దురగాసి ధర్మారావు, సోషల్ మీడియా మండల కోకన్వీనర్ రెడ్డి రమణ, మాజీ సర్పంచులు శివాంగం నాగరాజు, గొర్లె రామినాయుడు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల క్యాంపస్: ఇబ్రహీంబాద్, ఎస్ఎంపురం గ్రామాల్లో కార్యక్రమాన్ని నిర్వహించారు. పీఏసీఎస్ అధ్యక్షుడు సనపల నారాయణరావు, ఎస్ఎంపురం సర్పంచ్ కోన సూర్యారావు పాల్గొన్నారు.

శ్రీకాకుళం రూరల్: కళ్లేపల్లిలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం జరిగింది. సర్పంచ్ గంగు నరేంద్రకుమార్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందిస్తూ జగనన్న ప్రభుత్వంలో చేస్తున్న మేలును వివరించారు. ఏఎంసీ చైర్మన్ మూకళ్ల తాతబాబు, జయానంద్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని 24వ డివిజన్‌లో డాక్టర్ ఊడి సంజన ఆధ్వర్యంలో నిర్వహించారు. 300 ఇళ్లకు స్టిక్కర్లను అతికించి ప్రజలకు పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వరుదు విజయ్, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

జి.సిగడాం: దవళపేటలో వైఎస్సార్‌సీపీ గ్రామ కన్వీనర్ పేడాడ శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాన్ని వివరించారు. సంతవురిటిలో కూడా జరిగింది. సర్పంచ్ బుడారి లక్ష్మణరావు, వ్యవసాయసలహా మండలి చైర్మన్ వెంకటసాయి పాల్గొన్నారు.

అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



కమ్మసిగడాంలో మహిళలకు సంక్షేమాన్ని వివరిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

- ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్

రణస్థలం: రాష్ట్రాభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారంజకపాలన అందిస్తున్నారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. కమ్మసిగడాం పంచాయతీ యాగాటిపాలెం, కాకిపాలెం, లోచెర్లపాలెం, కమ్మసిగడాం గ్రామాల్లో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. సమస్యలేమైన ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వీధి కాలువలు నిర్మించాలని, జగనన్న కాలనీలో ఇళ్లు మంజూరు చేయాలని కొంతమంది ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేశారు. త్వరలో పనులు చేస్తామని హామీ ఇచ్చారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను చేరువ చేస్తున్న సీఎం జగన్‌కు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, వైస్ ఎంపీపీ రాయపురెడ్డి భుజంగరావు, మండల నాయకులు గొర్లె అప్పలనర్సునాయుడు, పైడి శ్రీనివాసరావు, చిల్ల వెంకటరెడ్డి, గురాన మానస, గ్రామ నాయకులు సింక గౌరీసూర్య, రెడ్డి వాసు, కలిశెట్టి కన్నంనాయుడు, గొర్లె చైతన్య, లోచెర్ల క్రిష్ణ, పి.నగేష్, యాగాటి గణేష్, సబ్బి మహాలక్ష్మి, పోలాకి సూర్యనారాయణ పాల్గొన్నారు.

మహాసభల పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం: తిరుపతిలో ఈ నెల 16, 17, 18 తేదీల్లో జరగనున్న అఖిల భారత మహాసభలను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గాసి గణేష్ కోరారు. ఇందుకు సంబంధించిన పోస్టర్లను రిమ్స్ ఆస్పత్రి ఆవరణలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేఖ విధానాలను ఐక్యంగా తిప్పికొట్టడానికి ఈ సభలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కార్మిక వర్గ ప్రయోజనాల కోసం ఉద్దేశించిన కార్మిక చట్టాలను పెట్టుబడికి అనుకూలంగా సర్దుబాటు చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్రంలో మతోన్మాద బీజేపీ ప్రభుత్వ హయాంలో కార్మిక వర్గం మీదే కాకుండా ముస్లిం, మైనార్టీలు, క్రైస్తవులు, దళితులపై దాడులు చేస్తూ లౌకిక రాజ్యానికి అవకాశం లేకుండా పాసిస్టు పాలన వైపు అడుగులు వేస్తోందన్నారు. కార్యక్రమంలో రిమ్స్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి దమ్ము సింహాచలం, సెక్యూరిటీ యూనియన్ కన్వీనర్ అన్నెపు సూర్యనారాయణ, దుర్గాసి గోవిందమ్మ, హనుమంతు లక్ష్మణరావు, కృష్ణమూర్తి, అప్పారావు పాల్గొన్నారు.

సంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం

- పల్లెనిద్రలో యువనేత రామ్‌మనోహర్‌నాయుడు



నిద్రిస్తున్న రామ్‌మనోహర్‌నాయుడు

శ్రీకాకుళం రూరల్: సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. ఆయన అందించిన ఫలాలు అనేక కుటుంబాల్లో వెలుగులు నింపాయని చెప్పారు. సోమవారం రాత్రి నైరా గ్రామంలో ఆయన పల్లెనిద్ర చేపట్టారు. ముందుగా ఇంటింటికీ వెళ్లి పార్టీ కరపత్రాలు అందిస్తూ 'మా నమ్మకం నువ్వే జగనన్న'స్టిక్కర్లను అంటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అధికారం చేపట్టినప్పటి నుంచి నేటి వరకూ ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమం దిశగా అడుగులు వేస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి 2024లో కూడా పట్టం కట్టాలని ప్రజలను కోరారు. రానున్న ఎన్నికల్లో అధికారం కోసం టీడీపీ నాయకులు ఎల్లో మీడియాతో కలిసి అడ్డదారులు తొక్కుతారని.. వారి మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. మంచి నాయకత్వ లక్షణాలు ఉన్న జగన్‌కు మనమంతా అధికారం ఇవ్వాలన్నారు. సీఎంకు మద్దతుగా గ్రామస్తులు నినాదాలు చేశారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్ మూకళ్ల తాతబాబు, మండల పార్టీ అధ్యక్షుడు చిట్టి జనార్దనరావు, పార్టీ నాయకులు ఎచ్చెర్ల శ్రీధర్, బొబ్బాది చంద్రమౌళి, చిట్టి రవికుమార్, ఊటపల్లి కృష్ణ, ఇనుముల జనార్దన్, రావాడ మోహన్, గేదెల శంగల్వరావు, నీలంశెట్టి రామకృష్ణ, అలుగుబెల్లి నాగభూషణరావు పాల్గొన్నారు.

సీఎం జగన్ మహిళల పక్షపాతి



మాట్లాడుతున్న హేమమాలినీరెడ్డి

ఎచ్చెర్ల క్యాంపస్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళల పక్షపాతి అని జెడ్పీటీసీ సభ్యురాలు, రాష్ట్ర మహిళా ఆర్థిక సహకార సంస్థ అధ్యక్షురాలు బల్లాడ హేమమాలినీరెడ్డి అన్నారు. కుప్పిలిలో డాక్టర్ వైఎస్సార్ ఆసరా మూడో విడత సంబరాలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత టీడీపీ ప్రభుత్వం స్వయం సహాయ సంఘాల మహిళలను రుణమాఫీ పేరుతో మోసం చేసిందన్నారు. ప్రస్తుత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ మూడు విడతలు పూర్తిచేసిందన్నారు. ప్రతి మహిళ ముఖ్యమంత్రి జగన్‌కు అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బల్లాడ హిందుమతి, మాజీ ఎంపీపీ బల్లాడ జనార్దనరెడ్డి పాల్గొన్నారు.

సజ్జలను కలిసిన ధనుంజయరావు



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డిని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎన్ని ధనుంజయరావు విజయవాడలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడి పనిచేస్తున్నానని.. తగిన గుర్తింపు ఇవ్వాలని కోరినట్టు ధనుంజయరావు తెలిపారు. పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన సూచించినట్టు చెప్పారు.

మొక్కజొన్న సాగుపై అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం రూరల్: గూడేం గ్రామానికి చెందిన రైతులకు మొక్కజొన్నసాగుపై సెంచూరియన్ యూనివర్సిటీ అగ్రికల్చర్ విద్యార్థులు సోమవారం అవగాహన కల్పించారు. ఫీల్డ్ వర్క్‌లో భాగంగా విద్యార్థిని కూన సాధన తదితరులు మొక్కజొన్న పంటను సందర్శించారు. మెరుగైన దిగుబడులకు తీసుకోవాల్సిన సూచనలను రైతులకు వివరించారు.

చిరంజీవిని కలిసిన బార్‌అసోసియేషన్ ప్రతినిధులు



చిరంజీవిని కలిసిన అసోసియేషన్ ప్రతినిధులు

శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన డాక్టర్ ఎన్ని సూర్యారావు, ఇతర కార్యవర్గ సభ్యులు వినియోగదారుల ఫోరం చైర్మన్ రఘుపాత్రుని చిరంజీవిని తన చాంబర్లో సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన కార్యవర్గాన్ని ఆయన అభినందించారు. మంగళవారం బార్ చైర్మన్ కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన అల్పాహార విందుకు ఆహ్వానించారు. చైర్మన్‌ను కలిసిన వారిలో బార్ అసోసియేషన్ కార్యదర్శి పొన్నాడ రాము, ఉపాధ్యక్షుడు చంద్రమోహన్, కార్యవర్గ సభ్యుడు ఎం.భవానీప్రసాద్, మహిళా ప్రతినిధి వి.హరిప్రియ, బీసీ అడ్వకేట్స్ సంఘం అధ్యక్షుడు ఆగూరి ఉమామహేశ్వరరావు, కార్యదర్శి చౌదరి లక్ష్మణరావు ఉన్నారు.

గోరుముద్ద పరిశీలన

ఎచ్చెర్ల క్యాంపస్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్య బలోపేతం కావాలని ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. బుడగుట్లపాలెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సోమవారం పరిశీలించారు. నాడు-నేడు పథకం ద్వారా కల్పించిన మౌలిక వసతులు, జగనన్న గోరు ముద్ద అమలు తీరు పరిశీలించారు. భోజనంలో మెనూ పక్కాగా అమలు చేయాలన్నారు. నూతన విద్యా విధానం అమలు నేపథ్యంలో భవిష్యత్తులో విద్యలో సమూల మార్పులు వస్తాయని చెప్పారు. ప్రభుత్వ పథకాలైన అమ్మఒడి, జగనన్న విద్యాకానుక విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తల్లిదండ్రులు విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గ్రామంలో ఒక్క డ్రాపౌట్ లేకుండా విద్యార్థులు పాఠశాలలో ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో బడివానిపేట సర్పంచ్ కారి తాతారావు, నాయకులు మాడుగుల మురళీధర్‌బాబా, తుగటి రమణ, అంబటి రాంబాబు పాల్గొన్నారు.

బ్యాంకింగ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



బ్యాంకును ప్రారంభిస్తున్న కిరణ్‌కుమార్

రణస్థలం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ లబ్ధిదారులకు సక్రమంగా బ్యాంకుల ద్వారా చేరవేస్తున్నారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. పాతర్లపల్లి గ్రామంలో యూనియన్ బ్యాంక్ నూతన శాఖను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ బ్యాంకింగ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, రణస్థలం జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, మండల నాయకులు లంకలపల్లి ప్రసాద్, చిల్ల వెంకటరెడ్డి, పాతర్లపల్లి సర్పంచ్ గొర్లె రాధకృష్ణ, నాయకులు మహంతయ్య, ముఠామేస్త్రి, యూనియన్ బ్యాంక్ విశాఖ ఏరియా ఫీల్డ్ జనరల్ మేనేజర్ కేఎస్ శివవరప్రసాద్, రీజనల్ హెడ్ డీకేవీఎస్ఎస్ గురునాథరావు, పాతర్లపల్లి యూనియన్ బ్యాంక్ మేనేజర్ శరత్‌చంద్ర పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

భూ హక్కు పట్టాలు పంపిణీ

ఎచ్చెర్ల క్యాంపస్: ముద్దాడ పంచాయతీ పరిధి కేఏ అగ్రహారం రైతులకు జగనన్న శాశ్వత భూహక్కు పట్టాలను సర్పంచ్ ముద్దాడ శంకరరావు సోమవారం పంపిణీ చేశారు. ప్రభుత్వం భూములను రీసర్వే చేసి హద్దురాళ్లు ఏర్పాటు చేసి ధ్రువీకరణ పత్రాలను రైతులకు అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో వీఆర్వో సునీత పాల్గొన్నారు.

సర్వే పూర్తయిన గ్రామాల్లో హద్దురాళ్లు ఏర్పాటు

ఎచ్చెర్ల క్యాంపస్: జగనన్న శాశ్వత భూ హక్కు సర్వే పూర్తయిన గ్రామాల్లో హద్దురాళ్లు ఏర్పాటు చేస్తున్నట్టు తహసీల్దార్ టి.సత్యనారాయణ తెలిపారు. తన కార్యాలయంలో సోమవారం మాట్లాడుతూ.. మండలంలోని తొమ్మిది గ్రామాల్లో భూ సర్వే పూర్తికాగా, ప్రస్తుతం భగీరథపురం, ఎచ్చెర్ల, దోమాం పంచాయతీల్లో హద్దురాళ్లు వేస్తున్నట్లు చెప్పారు. అధికారులు రోజుకు 120 హద్దురాళ్లు పాతేలా నిర్దేశించగా వంద వరకు వేస్తున్నట్లు వివరించారు. జిరాయతీ, ప్రభుత్వ, డి.పట్టా భూముల్లో హద్దురాళ్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ పథకంలో భాగంగా ప్రతి నెల 9, 10 తేదీల్లో గర్భిణులకు వైద్య పరీక్షలు చేస్తున్నారు. ఈ పరీక్షల్లో ఎత్తు, బరువు, ఆరోగ్య పరిస్థితి సమీక్షించి మందులు అందజేశారు. తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలు వివరించారు. ఆస్పత్రుల్లో ప్రసవాలపై అవగాహన కల్పించారు.

తాళ్లవలసలో ఉచిత వైద్య శిబిరం

లావేరు: వైఎస్సార్ ఫ్యామిలీ ఫిజిషియన్ క్లినిక్ కార్యక్రమంలో భాగంగా తాళ్లవలస గ్రామంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. లావేరు పీహెచ్‌సీ వైద్య సిబ్బంది, సచివాలయ ఏఎన్ఎం శిబిరానికి వచ్చిన వారికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. గ్రామస్థాయిలోనే మెరుగైన వైద్యం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని.. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు కోరారు.

నేడు మెట్టవలసలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

జి.సిగడాం: మెట్టవలస గ్రామ సచివాలయం పరిధిలో మంగళవారం మధ్యాహ్నం మూడు గంటలకు 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ నిర్వహిస్తారని ఎంపీపీ మీసాల సత్యవతి సోమవారం తెలిపారు. సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అన్నిశాఖ అధికారులు హాజరు కావాలని కోరారు.

సింగుపురంలో నేత్ర వైద్య శిబిరం

శ్రీకాకుళం రూరల్: సింగుపురం గ్రామంలోని సచివాలయంలో వైఎస్సార్ కంటి వెలుగు పథకంలో భాగంగా వైద్య శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 50 మందికి ఆఫ్తాలమిక్ అధికారి ఎం.ఆర్.కె.దాస్ ఆధ్వర్యంలో నేత్ర పరీక్షలు చేశారు. వీరిలో 20 మందికి అద్దాలు అవసరమని, మరో పది మందికి శస్త్ర చికిత్సల కోసం ఎంపిక చేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆదిత్యనాయుడు, ఎంపీటీసీ సభ్యుడు బగ్గు అప్పారావు, నక్క శంకర్ పాల్గొన్నారు.